ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక, ఫిబ్రవరి 5: మండలంలోని కోర్కళ్ గ్రామం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు న మోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. వివరాల ప్రకారం.. మండలం లోని కోర్కళ్ గ్రామానికి చెందిన ఎల్కపెల్లి రాజ య్య మానేరువాగు నుంచి బుధవారం ఉద యం అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక తర లిస్తుండగా, బస్టాండ్ వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో ఎవరు అక్రమ ఇసుక రవాణాకు చేస్తే చర్య లు తప్పవనిఎస్ఐ తిరుపతి హెచ్చరించారు.

ఎమ్మెల్యే పరామర్శ..

చొప్పదండి, ఫిబ్రవరి 5 : మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన ఎస్సై కొక్కుల శ్వేత మంగళవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వేర్వేరుగా వచ్చి పరామర్శించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్వేత కు టుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుం టామన్నారు. ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

నులిపురుగుల నిర్మూలనపై శిక్షణ

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 5 : మండ లంలోని చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నులిపురుగుల నిర్మూలనపై ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా చామనపల్లి పీహె చ్‌సీ వైద్యుడు మనోహర్ మాట్లాడుతూ, ఈ నెల 10న అన్ని గ్రామాల్లోని పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలను వేయాలని, అందుబాటులో లేని పిల్లలకు 17న మాత్ర లను తప్పని సరిగా వేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో ఎంఈవో రవీం దర్, పలువురు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 5 : మండ లంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చామనపల్లి, నగునూర్, పదో తరగతి చదవు తున్న విద్యార్థులకు, పదో తరగతిలో ప్రత్యేక తరగతుల నిర్వహ ణను మండల విద్యాధి కారి రవీందర్ పర్యవేక్షణ చేశారు. బుధవా రం నగునూర్ పాఠశాలలో విద్యార్థులకు పదో తరగతిలో ప్రత్యేక తరగతుల వలన విద్యార్థులతో ఇంట్రాక్ట్ కావడం, విద్యార్థుల కు ఉన్న సందేహాలు, ఉపాధ్యా యులు తీసు కోవాల్సిన చర్యలను సూచించారు. అనంత రం చెర్లభూత్కూర్‌లోని ప్రాథ మికోన్నత పాఠశాలను సందర్శించారు.

తరగతులను పర్యవేక్షిస్తున్న రవీందర్

నమస్తే తెలంగాణ CLASSIFIED

LOSS OF RC

★I CHILUKA HARISH, S/o. MURALIDHAR, R/o. Vidya Nagar, Karimnagar, my original RC No: "TS02FD6414" Motorcar was Lost. If found anyone Cont: 8125948101.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జ్యోతిష్మతి

జ్యోతిష్మతిలో ఈవెంట్స్ పోస్టర్ల ఆవిష్కరణ

తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి 5 : మండలంలోని జ్యోతిష్మతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ అండ్ సైన్సెస్ కళాశాలల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు కళాశాల క్యాంపస్‌లో స్పోర్ట్స్ ఫియస్టా (ఇంటర్ కాలేజీయేట్ స్పోర్ట్స్ మీట్), ఇన్నోఫెస్ట్ (ఇంటర్ కాలేజీ యేట్ టెక్నికల్ ఈ వెంట్స్) రేడియన్స్-2025, (ఇంటర్ కాలేజీయేట్ కల్చరల్ ఈ వెంట్స్)కు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ నెల 20 నుంచి 28 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని మార్చి1 నుంచి ఉత్సవ్-2025 వార్షిక దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. కళా శాల కరస్పాండెంట్ జువ్వాడి సుమిత్ సాయి, కళాశాల ప్రిన్సిపాల్ టీ అనిల్ కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ వీ రాజ్ కుమార్, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుంచే జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి : డీఈవో

మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రావు

శంకరపట్నం, ఫిబ్రవరి 5 : విద్యార్థినులు బాల్య దశ నుంచే జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని డీఈవో జనార్దన్‌రావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో 'వాయిస్ 4 గర్ల్స్' సంస్థ ఆధ్వర్యంలో 7,8,9వ తరగతి విద్యా ర్థినులకు 'దిశ' శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, పాఠశాలల్లో ఉపాధ్యాయులు బాలికలకు విద్యతో పాటు జీవన నైపుణ్యాల పెంపు నకు కృషి చేయాలని తెలిపారు. అలాగే విద్యార్థునులకు భవిష్యత్తులో ఉపకరించే కోర్సులు, భవిష్యత్తును నిర్దేశించే లక్ష్యాలు, ఆరోగ్య సంరక్షణ, ఆత్మరక్షణ, భద్రత, తది తర అంశాలపై వాయిస్ 4 గర్ల్స్ సంస్థ సభ్యులు అవగాహన కల్పించారు. డీఈవో ప్రతినిధి క్రుపారాణి, ఎంఈవో లక్ష్మీనారాయణ, కాంప్లెక్స్ హెచ్ఎం సుబాష్ పాల్గొన్నారు.

బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి : ఎంఈవో పావని

చిగురుమామిడి, ఫిబ్రవరి 5: బాలికలు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో ముందుకెళ్లా లని మండల విద్యాధికారిని పావని సూచించారు. మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పది రోజులుగా నిర్వహించిన' వాయిస్ ఫర్ గర్ల్స్' కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని, భవిష్యత్‌లో రాణించాల న్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి సుజాత, సీఆర్‌టీలు, ఫీల్డ్ కోఆర్డినేటర్ సాహిత్య, కౌన్సిలర్స్ దీపిక, దేవిక, విద్యార్థులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

రెడ్డి సంఘాల ఐక్యవేదిక నాయకులు అడిషనల్ డీసీపీకి ఫిర్యాదు

రామడుగు : పోలీస్‌స్టేషన్‌లో తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేస్తున్న రెడ్డి సంఘం నాయకులు

రాంనగర్, ఫిబ్రవరి 5: ఎమ్మెల్సీ చింత పండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రెడ్డి సం ఘాల ఐక్యవేదిక నాయకులు బుధవారం అడిషనల్ డీసీపీకి ఫిర్యాదు చేశారు. మూ డు రో జుల క్రితం వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీసీ గర్జన పేరిట నిర్వహించిన సభలో రెడ్డి సామాజిక వర్గాన్ని కించప రుస్తూ మాట్లాడారు. కొంతకాలంగా టీవీ కార్యక్రమాల్లో సామాజిక మాధ్యమాల్లో పలు స మావేశాల్లో రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశా రు. గ్రామాల్లో అన్నికులాల్లో ఎలాంటి తారతమ్యం లేకుండా కలిసిమెలిసి జీవించే ప్రజల మధ్య తన రాజకీయ లబ్ధి కోసం అ నుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ చింత పండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

రామడుగు, ఫిబ్రవరి 5 : మండలం లోని మండలం గోపాల్‌రావుపేట శ్రీ వీరాంజనేయ రెడ్డి సంక్షేమసంఘం ఆధ్వ ర్యంలో రెడ్డి సంఘం నాయకులు తీన్మార్ మల్లన్నపై ఎస్సై శేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ఇక్కడ రెడ్డిసంఘం ప్రధాన కార్యదర్శి కర్ర విద్యాసాగర్‌రెడ్డి, కోశాధికారి చాడ దామో దర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి నర్సిం హారెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, కర్ర అశోక్‌రెడ్డి, ఎడవెల్లి మల్లారెడ్డి, నారాయణరెడ్డి, ఎడ వెల్లి మహిపాల్‌రెడ్డి, హన్మంతరెడ్డి ఉన్నారు.

చిగురుమామిడి, ఫిబ్రవరి 5 : తీన్మార్ మల్లన్న వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీ నామా చేయాలని మండల ఓసి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడు తూ, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్న సందర్భంలో కులాల మధ్య చిచ్చు పెట్టి అశాంతి నెలకొల్పుతున్న తీన్మార్ మల్లన్న బహిరం గ క్షమాపణ చెప్పాలన్నా రు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఓసి నాయకులు జంగ రమణా రెడ్డి, చిట్టిమల్ల రవీందర్, చిట్టిమల్ల శ్రీని వాస్, గంగు నాగేంద్ర శర్మ, కాటం సంపత్ రెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి, పోటు మల్లారెడ్డి, కలువల రాజేశ్వర్ రెడ్డి, రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, అంజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, రతన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, శంకర్ రెడ్డి, లచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి ఉన్నారు.

7న నామినేషన్‌కు పెద్దసంఖ్యలో తరలిరావాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి

మాట్లాడుతున్న మహేందర్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 5 : పీఆ ర్టీయూ టీఎస్, సోదర ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో కరీంన గర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెద క్ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థిగా ఈ నెల 7న నామినేషన్ వేస్తున్నానని పీఆ ర్టీయూ టీఎస్ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను ఉపాధ్యాయ ఎమ్మె ల్సీగా గెలిపిస్తే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దయ్యేంతవరకు పోరాడుతానని, లేని పక్షంలో ఆమరణ దీక్షకు కూడా వెను కాడనని చెప్పారు. ఈ నెల 7న పద్మనా యక మినీ ఫంక్షన్ హాల్ నుంచి ర్యాలీ బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకొని నామి నేషన్ వే యడం జరుగుతుందని, కాగా, భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై తనను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యుడు భట్టా పురం మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పీఆ ర్టీయూ ఆధ్వర్యంలో మహిళలకు అద నంగా ఐదు రోజుల సెలవులు, అప్రెంటిస్ జీవో రద్దు పరచడంతో పాటు నేషనల్ ఇంక్రిమెంట్లు ఇప్పించడం లాంటి ఘనత పీఆర్టీయూకే దక్కిందన్నారు. ఉపాధ్యా యులు అధ్యాపకులు సంఘాలకు అతీ తంగా ఆలోచించి వంగ మహేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు జాలి మహేందర్ రెడ్డి, టీఆర్టీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సుంకిశాల ప్రభా కర్ రావు, మైనార్టీ ఎంప్లాయీస్ వైస్ ప్రెసి డెంట్ రవూఫ్ అంజాద్ పాల్గొన్నారు.

వలంటీర్ రుచితకు ఘన సన్మానం

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 5 : ఎస్సారార్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ రుచిత ఇటీవల న్యూఢి ల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనగా, వాలంటీర్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు అభినం దించి, సత్కరించారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లా డుతూ, రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొని రుచిత ఎస్ఆర్ఆర్ కళాశాల ఘన తని పెంచిందన్నారు. రిపబ్లిక్ డే పరే డ్‌లో పాల్గొనడం జీవితంలో ఒక మైలురాయి అని, విద్యార్థి దశలో అది పొందడం మరిచిపోలేని అను భూతన్నారు. కళాశాల వైస్ ప్రిన్సి పాల్ టీ రాజయ్య, పీ నితిన్, ఎన్ఎ స్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ బీ ఎలిజ బెత్ రాణి, డాక్టర్ అర్జున్, డాక్టర్ రాజేశం, డాక్టర్లు పడాల తిరుపతి, ఆర్ శ్రీనివాస్, ఎన్సీసీ ఆఫీసర్ మేజ ర్ సంజీవ్, స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 5 : జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మార్చి 5, 6 తేదీ లలో నిర్వహించే జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం కళా శాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామ కృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. తెలం గాణ ప్రాచీన వాఙ్మయం అవలోకనం అనే అంశంపై నిర్వహించే ఈ జాతీయ సెమినార్ ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు సౌజన్యంతో కళాశాలలో జరుగబో తున్న క్రమంలో ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు. తెలుగు విభాగ అధిపతి డా.బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ, తెలంగాణలోని వాఙ్మయాన్ని పరిశోధనాత్మక పత్రాల ద్వారా అవలోకనం చేయడంతో మన ప్రాంత సాహిత్య సంస్కృతులను భవిష్యత్ తరాల వారికి అందించవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, ఐక్యూ ఏసీ కోఆర్డినే టర్ హరిజోత్ కౌర్, డాక్టర్ కే సురేందర్ రెడ్డి, డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నగరంలో నీటి సరఫరాకు అంతరాయం

కార్పొరేషన్, ఫిబ్రవరి 5 : కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో గురువారం నీటి సరఫరా చేయరని ఎగ్జిక్యూటివ్ ఇంజి నీర్ సంజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్యాం నుంచి వచ్చే రావాటర్ పైపులను మరమ్మతు పనులు సాగుతున్నందున నీటి సరఫరా చేయమని తెలిపారు. ప్రజలు గమ నించాలని సూచించారు.

విద్యుత్ అంతరాయం.. మిషన్ భగీరథకు బ్రేక్

తిమ్మాపూర్, ఫిబ్రవరి 5 : సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా మిషన్ భగీరథ నీటి సరఫరా రెండు రోజుల అంతరాయం కలగనున్నట్లు మిషన్ భగీరథ ఈఈ రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఎం డీలోని ప్రధాన పంప్‌హౌస్ సబ్ స్టేషన్ మర మ్మతుల కారణంగా మానకొండూర్, హుజూరాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గ ల్లోని గ్రామాలకు గురువారం, శుక్రవారం రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివే యనున్నట్లు ఆయన తెలిపారు.

ఎరువుల కొరత రానివ్వొద్దు

తిమ్మాపూర్, జనవరి 5 : మండలంలోని రైతులకు సరిపడా ఎరువులను అందుబా టులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికా రిణి భాగ్యలక్ష్మి సూచించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లోని ఎరు వులు, మందుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ పాస్ మిషన్ వాడకంపై ఆరా తీశారు. ఏఈవోలు చేస్తున్న డిజిటల్ క్రాప్ బుకింగ్ నమోదును పరిశీలించారు. ఆమెతో పాటు ఏవో సురేందర్, ఏఈవో పున్నం చందర్, ప్రవీణ్ రైతులు ఉన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విద్యానగర్, ఫిబ్రవరి 5 : కరీంనగర్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో బుధ వారం ఆర్యవైశ్య సంఘం సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబి రంలో 150 మందికి వైద్యులు నాగరాజు, వేణుగోపాల్ వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ దవాఖాన సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ, ఆర్య వైశ్య సంఘం సభ్య లకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో జిల్లా ఆర్య వైశ్య మహా సభ అధ్య క్షుడు కన్న కృష్ణ, వైశ్య సేవా కేంద్రం అధ్య క్షుడు చిదుర సురేశ్, పట్టణ ఆర్య వైశ్య అధ్య క్షుడు నాగునూరి రాజేందర్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, సంతోష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాలింత మృతి

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 5: అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఓ బాలింత పరిస్థితి విషమించి మృతి చెం దింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మానకొండూర్ మండ లం మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర విజయ-సంపత్‌కు ఇద్దరు కూతుర్లు. పెద్ద కూతురైన నల్లగొండ అఖిలను కొండపల్కల గ్రామానికి చెందిన నల్లగొండ ప్రవీణ్‌కు ఇచ్చి ఏడాది క్రితమే వివాహం చేశారు. 17 రోజుల క్రితం అఖిల మగబిడ్డకు జన్మని చ్చింది. అప్పటి నుంచి అఖిల అనారోగ్యం పాలవడంతో కరీంనగర్‌లో పలు దవాఖా నల్లో చికిత్స అందించారు. ఎంతకీ నయం కాకపోవడంతో హైద రాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారు. 10 రోజుల నుంచి చికిత్స అందిస్తున్నారు. బుధవారం అఖిల పరిస్థితి విషమించి మృతి చెందింది.

కరాటేలో మెరిసిన సాయి సంతోష్‌కు ప్రశంస

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 5 : ఇటీ వల ముంబైలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్‌కు చెందిన సాయి సంతోష్ పసిడి, రజత పతకాలు సాధించి, హుజూరాబాద్ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటడంతో పలువురు ప్రము ఖులు ప్రశంసించారు. పట్టణానికి చెందిన జూపాక పల్లవి, హరిప్రసాద్ కుమారుడు సాయి సంతోష్ ముంబైలోని ప్రియదర్శిని ఇండోర్ స్టేడియంలో వరల్డ్ పులకాశి షోటో ఖాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరి గిన కరాటే పోటీల్లో అండర్-14 విభా గంలో పాల్గొన్న సాయి సంతోష్ కటాస్‌లో స్వర్ణం సాధించగా, స్పారింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు. కాగా, మంగళవారం సాయి సంతోష్, కరాటే మాస్టర్ బాబురా వును పట్టణ సీఐ తిరుమల్ గౌడ్‌తో పాటు పలువురు శాలువాతో సన్మానించి, అభినం దించారు.

ఎస్సారార్‌లో ఏఐ ఉపయోగంపై వెబినార్

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 5 : జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ అట నామస్ కళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియో గం.. వరమా - శాపమా' అనే అం శంపై జాతీయ వెబినార్ నిర్వహిం చారు. ఈ కార్యకరమానికి ము ఖ్య వక్తగా పశ్చిమ బెంగాల్ కలకత్తాలోని సెయింట్ జేవియర్ అటానమస్ కళా శాల ప్రొఫెసర్ కౌశిక్ చటర్జీ పాల్గొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన నూతన మార్పులతో వ్యాపా ర పారిశ్రామిక రంగాలతో పాటు పరి శోధనలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్‌ను విరివిగా వినియోగిస్తున్నా రన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామ కృష్ణ మాట్లాడుతూ, పరిశోధనలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రముఖ పాత్ర వహిస్తుందని, ఆధునిక ఏఐ అప్లికేషన్లపై అధ్యాపకులు, విద్యా ర్థులు పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఇక్కడ కామర్స్ విభాగాధి పతి టీ రాజయ్య, వెబినార్ సమన్వ యకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి మాట్లా డుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి, ఇతర దేశాల నుంచి 1200 మంది వెబినార్ కోసం నమోదు చేసుకొని వివిధ మాధ్యమాల ద్వారా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్, టీజీసీజీటీఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, సదస్సు వైస్ చైర్మన్ టీ రాజ య్య, నిర్వహణ కార్యదర్శి డాక్టర్ మల్లారెడ్డి స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

డప్పుల పంపిణీ

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 5: ఈనెల 5న చేపట్టిన వేయి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని పురస్కరించు కొని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్య క్షుడ మంద కృష్ణ మాదిగపిలుపు మేరకు దివంగత గాలి రాజు మల్ల య్య,శారదల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సభకు వెళ్తున్న కార్యకర్త లకు 50 డప్పులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌నగర్, దుర్గ మ్మవాడ, ప్రియదర్శిని కాలనీ వాసులు పాల్గొన్నారు.

వర్గీకరణ పేరుతో మాలల గొంతు నులిపిన ప్రభుత్వం

ఇల్లందకుంట ఫిబ్రవరి 5: ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీక రణ పేరుతో మాలల గొంతు నులిపి అనాయ్యం చేసిందని మాల మహా నాడు జిల్లా నాయకుడు మేదరి నరేం దర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ బిల్లును పునర్ సమీక్షించా లని డిమాండ్ చేశారు. మాల మహా నాడు నాయకులు పాల్గొన్నారు.

అపోలో రీచ్‌లో ఘనంగా ఫౌండర్స్ డే

విద్యానగర్, ఫిబ్రవరి 5 : అపోలో గ్రూప్ వ్యవస్థాపకుడు పద్మ విభూషణ్ డాక్టర్ ప్రతాప్‌సీ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, బుధవారం అపోలో రీచ్ హాస్పిటల్‌లో ఫౌండర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వారు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు వైద్య సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ, కరీంన గర్‌లోని అనాథ వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులు, లబ్ధిదారులు హాస్పిటల్ యాజమాన్యానికి, వీబీ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్య క్రమంలో వీబీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వీరబ్రహ్మేంద్ర స్వామి, అపోలో రీచ్ హాస్పి టల్ పరిపాలన అధికారి డాక్టర్ నాగ సతీశ్‌కుమార్, సిబ్బంది పాల్గొని సేవా కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.

అట్టహాసంగా క్రీడోత్సవాలు

కొత్తపల్లి, ఫిబ్రవరి 5 : క్రీడలు మనస్సుకు ఉల్లాసాన్ని అందిస్తాయని, ఆటల తో మానసిక ఉల్లాసమే కాకుండా మెదడు చురుగ్గా పనిచే స్తుందని కిమ్స్ విద్యా సంస్థల చైర్మన్ పేర్యాల రవీందర్‌రావు పేర్కొన్నారు. కిమ్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో రెండు రోజు ల పాటు జరుగనున్న క్రీడా పోటీలను కిమ్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ సాకేత్ రామారావుతో కలిసి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. పురుషుల విభాగంలో క్రికెట్, మహిళల విభాగంలో కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ సొగాని కొమురయ్య, కిమ్స్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అర్జున్‌రావు, కృష్ణమో హన్, వెంకటస్వామి, డా ఆదినారాయణ, గౌతమ్, చారి, అధ్యాపకులు పాల్గొన్నారు. క్రికెట్ విభాగంలో 10 టీమ్‌లు, కబడ్డీలో 6, ఖోఖోలో 4 టీమ్‌లు పోటీ పడుతున్నాయి.

పోటీలను జెండా ఊపి ప్రారంభిస్తున్న రవీందర్‌రావు

ప్రతి పౌరుడు దేశసేవకు అంకితం కావాలి

రామడుగు, ఫిబ్రవరి 5 : ప్రతి పౌరుడు దేశ సేవకు అంకితం కావాలని రుక్మాపూర్ సైనిక్‌స్కూల్ ఎన్డీఏ డైరెక్టర్ కల్నల్ కేసీ రావు పేర్కొన్నారు. రామడుగు మండలం గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్నల్ కేసీ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ దేశాలకు మన గొప్ప సంస్కృతిని చాటిన భారత దేశంలో పుట్టినందుకు ప్రతి పౌరుడూ గర్వించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో రకంగా దేశ సేవకోసం పాటుపడాలన్నారు. నాలుగు దశాబ్దాలుగా తన సుదీర్ఘ సేవాకాలంలో తాను సాధించిన అనేక గొప్ప విషయాలను చిన్నరుల ముందు ఉంచారు. విద్యార్థులు ఎంతో ప్రేరణ పొంది భవిష్యత్తులో గొప్పగా దగాలన్నారు. దేశ సరిహద్దుల్లోల్ల శత్రువులతో పోరాడే విషయంపై వివరిస్తున్న సమయంలో విద్యార్థులు అందరు గొప్ప అనుభూతిని పొందారు. దీనిలో భాగంగా ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌పై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు భగవంతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చామనపల్లిలో లెప్రసీ